కర్నూలు I నంద్యాల
వార్త
17 జనవరి, 2023 మంగళవారం పేజీలు 4

# మహానంది క్షేత్రంలో సంక్రాంతి పండుగ కనుమ వేడుకలు

**మహానంది, జనవరి 16, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్వామివారి పల్లకీ ఉత్సవం గ్రామంలో నిర్వహించారు. శ్రీసీతాసమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులను పల్లకీలో అశీనులను గావించిప్రతే ్యక పూజా కార్యక్రమాలు ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు రవిశంకర్ అధ్వర్యంలో ప్రతే ్యక పూజకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామోత ్సవం నిర్వహించారు. కనుమ పండుగ సందర ్భంగా నిర్వహించిన పార్వేట ఉత్సవం, పరుగుపందెం నిర్వహించారు. పందెంలో మహానందికి చెందిన సుమంత్ అనే యువకుడు విజయం సాధించారు. మహిళలు దేవస్థానంలో అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో విజేతలుగా గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుతులు ఆలయ ఇఓ అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఇఓ మధు, ధరకర్త మల్లిఖార్జున, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కైలాస వాహనంపై విహరించిన పార్వతి పరమేశ్వరులు

**శ్రీశైలంప్రాజేక్టు,జనవరి16,ప్రబాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నిక దీక్షతో ఏడురోజులపాటు నిర్వహించబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు అయిదవ నాడైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. ఉత్సవాల్లో బాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకలా ్యణం కోసం చతుర్వేద పారాయణలు, జపాలు, రుద్రపారాయణ చేయడం జరిగింది. తరువాత మందపారాదనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదేవిధంగా సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను, జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడ్డాయి. ఈబ్రహ్మోత్సవాల్లో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు రావణవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామివారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో కైలాసవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత పురవీదుల్లో గ్రామెత్సం జరిపించబడింది. గ్రామొత్సవంలో జానపద కళారూపాలు ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గ్రామొత్సవ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.లవన్న, ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు, వేదపండింతులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

# చెరువులకు హంద్రీనీవా నీటిని నింపుతాం

## చెరువులను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన రాజారెడ్డి



**ప్యాపిలి జనవరి16 ప్రభాతవార్త**

డోన్ నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా నీటిని నింపుతామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంగళాంపల్లె, ఓబులదేవరపల్లి, ఏనుగుమర్రి, మెట్టుపల్లి, పెద్దపూదెళ్ల చెరువులను సోమవారం మంత్రి బుగ్గన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ, డోన్ నియోజకవర్గాలలోని 64 చెరువులకు హంద్రీనీవా నీటిని వచ్చే ఖరీఫ్‌నాటికి నింపుతామని ప్రకటించారు. కరువు ప్రాంతమైన డోన్, పత్తికొండ నియోజకవర్గాలో వానలు వస్తేనే పంటలు పండేవని, రైతులు అధికంగా పంటలు పండించాలనే లక్ష్యంతో చెరువులకు హంద్రీనీవా నీటిని నింపడం కోసం కోట్లాది రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. రైతులు సుబిక్షంగా ఉంటేనే దేశం బాగుంటుందని, పుష్కలంగా పంటలను పండించి ప్రజలకు ఆహారధాన్యాలను అందిస్తున్న రైతన్న దేశానికి అన్నదాతగా నిలిచారని కోనియాడారు. రైతుల సంక్షేమం కోసం వైకాపా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, పంటల పెట్టుబడి సాయం, పంటల భీమా, సబ్సిడిపై నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాలలో అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులకు అవసరమైన సేవలను రైతుభరోసా కేంద్రాలలోనే అందిస్తూ అన్నదాతల చెంతకే సంక్షేమ పథకాలను అందిస్తున్నామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి, ఎమ్పీపి గోకులలక్ష్మి, రాజా నారాయణమూర్తి, డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బోరెడ్డి పుల్లారెడి్డ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, ఏనుగమర్రి సర్పంచ్ మదన్‌మోహన్, ఎమ్పీడివో ఫజిల్‌రహిమాన్, ఈవోఆర్డీ బాలక్రిష్ణ, ఏవో షేక్షావలి, హర్టికల్చర్ అధికారిణి కళ్యాణి, వ్యవసాయ సిబ్బందిలు పాల్గోన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న

# సిని హిరో శ్రీకాంత్



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి16,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంను సోమవారంనాడు సిని హిరో శ్రీకాంత్ తన సతిమణి ఊహాతో కలసి సతిసమేతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ఈక్రమంలో వారికి ఆలయ రాజగోపురం వద్ద అదికారులు, అర్చకస్వాములు సంప్రదాయ బద్ధంగా సాదర స్వాగతం పలికారు. తదుపరి ఆదికారులు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం అదికారులు శేషవస్త్రులతో సత్కరించి, లడ్డూప్రసాదాలు అందజేసారు.

# నంద్యాల్లో ఎగ్జిబిషన్ వింతలీలలు

**నంద్యాల,జనవరి 16,ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో అహ్లాదం కోసం వచ్చేప్రజలకు ఎగ్జిబిషన్ నిర్వాహకులు చుక్కలుచూపిస్తున్నారు. ప్రవేశద్వారం వద్దే ఒక్కొక్కరి వద్ద రూ.50లు వసలూచేయడంతో లోపల అత్యధిక రేట్లకు వసు ్తవుల అమ్మకాలు జరుగుతుండడంతో అడిగేవారు ఏవరు లేకపోవడం విశేషం. ఒక కుటుంబం ఎగ్జిబిషన్‌కు పోయిరావాలంటే సుమారు రూ.2000 వేలు ఖర్చుచేయాల్సి న అవశ్యకత ఏర్పడింది. సామాన్యమానవుడు ఎగ్జి బిషన్ అహ్లాదాన్ని తిలకించే అవకాశమే లేకపోవడం అధికారుల తప్పిదంగా భావించవచ్చు ఎగ్జిబిషన్‌లో ఎక్కడ కూడ ఫైర్, మున్సిపల్ నిబంధనలు పాటించిన అవకాశాలు కనబడడం లేదు. మామూళ్ళ మత్తులో కొందరు అధికారులు వ్యవసహారిస్తున్నప్పటికి ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహారిసు ్తన్నారు. బజ్జీలు, బొండాలు, నూనెపదార్థాలతో చేసే వంటకాలు అన్ని కూడ నాసిరకం నూనేతో చేస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. ఫుడ్‌సేఫ్టి అధికారులు కూడ ఎక్కడా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారులకు నజరానాలతో పాటు ఉచిత ప్రవేశాలు, ఉచిత వస్తువులు ఇవ్వడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు అరోపిస్తున్నారు.



## సుఖసంతోషాలతో

# మానవాళి వర్ధిలాల్లి

## సచ్చినాంధస్వామిజి



**శ్రీశైలంప్రాజేక్టు,జనవరి16,ప్రభావార్త :** సుఖ సంతోషాలతో మానవాళి అంతా వర్ధిల్లాలని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి వారు ఆ శ్రీశైల భ్రమరాంబా మల్లికారుజన స్వామివార్లను వేడుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు. ఈక్రమంలో స్వామిజి విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ సంక్రాంతి పండుగా సందర్భంగా క్షేమం కలగాలని, అరోగ్యంగా ఉండాలని రాష్ట్రామే కాక దేశం కూడా క్షేమంగా ఉండాలని ప్రార్ధిస్తూ మల్లికార్జున భ్రమరాంబుల క్షేత్రలలో మహనది కృష్ణనది క్షేత్రంలో గణపతి అశ్రమంలో శివప్రతిష్టా కూడా చేయడం జరిగిందని పేర్కన్నారు. 11 రోజులపాటు అతిరుధ్రయగ్నం ఇక్కడ చేసేందుకు సంకల్పించడం జరిగిందని, అతిరుద్రయగ్నం చాల కోలాహలంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పూర్ణహుతి దర్శించటం చాల మంచిదని వివరించారు. క్షేత్రంలో ఈ మహయజ్ఞనం తలపెట్టడం, చూడటం చాల సంతోషాదాయకంగా ఉందన్నారు. అడవిలో ఉండే స్వామి అడవి మల్లిక స్వామిఅన్నారు. సంక్రాంతి, గోబ్బి, కనుమ మూడు పండుగలు చేసుకుంటున్నామని ఈ సందర్భంగా అన్ని కష్టాలు మరచిపోతున్నామని మనకు వచ్చిన పాడిపంటలను ఒకే చోట సంగ్రహించి ఒకరికి ఒకరు సుఖంగా ఉండాలని, స్నేహంగా ఉండాలని శభదం చేస్తున్నారని చెప్పారు. సద్‌బుద్ధి ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందరికి ఈ రోజు నుండి రావాలని ఆ శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లను వేడుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ 11 రోజుల పాటు వేదోక్తంగా అతిరుద్రయగ్నం మహ సంకల్పం అనేది అశామశా కాదు విదేశాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యాలో రావడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా అన్నదానం లక్ష మందికి పైగా చేయాలనే సంకల్పంతో జరుగుతుందని అన్నారు. శ్రీశైలంలోనే చిన్న తనంలోనే దీక్షను స్వీకరించడం జరిగిందని అప్పటి సంకల్పమే ఈ క్షేత్రం అంటే నాకు ఇష్టం అని తెలిపారు. దీక్ష వస్త్రాలు అ స్వామిఅమ్మవార్లు కృష్ణనది ద్వారా నాకు అందజేయడం జరిగిందని చెప్పారు. మా నాన్నా నాకు చిన్నతనంలో పంచాక్షరి మంత్రం చెప్పడం జరిగిందని అన్నారు. కాగా ఈ 11 రోజులపాటు అతిరుద్రయగ్నంను జరిపించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. ఈ యగ్నంలో అందరు పాల్గోని ఆ శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల అశీస్సులు పోందాలని అన్నారు.

# యాగంటిలో సంక్రాంతి శోభ

**- కొండ దిగివచ్చిన శ్రీ యాగంటి ఉమామహేశ్వరస్వామి దంపతులు**

**- మహాశివరాత్రి కళ్యాణోత్సవానికి ఆహ్వానిస్తూ పార్వేట**

**- ఆ గ్రామాల్లో పార్వేట ఉత్సవ సంబరం**

**- తమ ఇంటి ఆడబిడ్డకు అడుగడుగునా స్వాగతం పలికిన గ్రామాల ప్రజలు**



పార్వేటలో భాగంగా స్వామివారి ఉత్సవమూర్తులను కొండకింది తీసుకువెలుతున్న దృశ్యం

**బనగానపల్లె,జనవరి16,ప్రభాతవార్త:** ఎర్రమల్ల కొండల్లో, పర్వతసానువుల మధ్యలో వెలసి గర్భాలయంలో నిత్యం విశేషాలంకరణలతో అభిషేకాలతో పూజలందుకునే శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతులు మకర సంక్రాంతి రోజున ఉత్సవమూర్తుల రూపంలో ఆదివారం కొండదిగి వచ్చారు. మాఘమాసంలో మహాశివరాత్రి పండుగ రోజున జరిగే శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించేందుకు తమను నిత్యం ఆరాధించే పాతపాడు, మీరాపురం, సాధుకొట్టం, యాగంటిపల్లె, మాదాసుపల్లె గ్రామాల ప్రజలను పెళ్లికి ఆహ్వానిస్తూ ప్రతిఏటా పార్వేట పేరిట ఆయా గ్రామాలకు వెళ్లడం శతాబ్దాలుగా, సాంప్రదాయంగా వస్తుంది. ఇలా తమ వివాహ వేడుకలకు ప్రజలను రారోండోయ్ పెళ్లి వేడుకలకంటూ ఆది దంపతులు స్వయంగా కొండదిగి రావడంతో నిజంగా ఈ ప్రాంత ప్రజల అదృష్ట ం. అలాగే గ్రామస్తులు కూడా ఉమామహేశ్వరిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ ఆదిదంపతుల రాకను గ్రామోత్సవం పేరిట అత్యంత వేడుకగా జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజు వేకువజామున గర్భగుడిలో స్వయంగా విగ్రహరూపంలో వెలసిన శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలోని ఉత్సవమూర్తులను విశేష అలంకరణ చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆలయం వెలుపల ఆయా గ్రామాల నుంచి వచ్చిన ఆయకట్లు, ప్రజలు ప్రత్యేకంగా సిద్ధంచేసిన పూలపల్లకిలో కొలువు ఉంచుతారు. ఈ ఏడాది ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, ఆలయ పూజారులు మహేష్ శర్మ, చిరంజీవి శర్మ, రాఘవేంద్ర శర్మలు స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం పార్వేటలో భాగంగా పల్లకిని పాతపాడు, మీరాపురం, యాగంటిపల్లె, సాధుకొట్టం, మాదాసుపల్లె, జోలాపు రం గ్రామాల ప్రజలు, భక్తులు మంగళవాయిద్యాలతో ఉత్సవమూర్తులు కొలువైన పల్లకిని కొండ పై నుంచి కిందికి తీసుకువచ్చి కాలినడకన మూడు కిలోమీటర్ల దూరంలోని పాతపాడు వరకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం పాతపాడు చేరుకున్న ఉత్సవమూర్తులు కొలువైన పల్లకిని పాతపాడు గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికి పల్లకిని తాము అందిపుచ్చుకుని గ్రామస్తుల సందర్శనార్థం గ్రామ నడిబొడ్డున ఉంచారు. అనంతరం ఉత్సవమూర్తుల పల్లకిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. పాతపాడు గ్రామంలో స్వామివారి పార్వేట అనంతరం గ్రామ పొలిమేరల్లో మీరాపురం గ్రామస్తులు ఆహ్వానం పలికి పల్లకిని తమ గ్రామానికి తోలుకొని వెళ్తారు. మీరాపురం గ్రామోత్సవం అనంతరం సాధుకొట్టం మీదుగా యాగంటిపల్లె గ్రామానికి చేరుకోని గ్రామోత్సవం అనంతరం మాదాసుపల్లె గ్రామోత్సవం తిరిగి పాతపాడు వచ్చిన స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి మళ్లీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో రెండు రోజుల పార్వేట ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ సుబ్బరాయుడు ఆధ్వర ్యంలో ఎస్ఐలు పి.రామిరెడ్డి, శంకర్‌నాయక్‌ల పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## నేటి నుంచి జిల్లాస్థాయిలో టీచర్ల సర్దుబాటు

# పదోన్నతుల ప్రక్రియకు కౌన్సిలింగ్



**నంద్యాల విద్య, జనవరి 16, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని నం ద్యాలలో వున్న ఉపాధ్యాయుల సర్దుబాటు, పదోన్నతల ప్రక్రియకు సంబంధించి మండలస్థాయిలో నిలిపివేయడం జరిగిందని పారదర్శకంగా జిల్లా కేంద్రంలో నేటి నుంచి ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారి డా.వి.రంగారెడ్డి తెలిపారు. మంగళవారం 10 గంటలకు ఏ క్యాంపు మాంటీస్సోరి పాఠశాల యందు నిర్వహించబడును, అక్టోబరు 2022లో జరిగిన పదోన్నతులకు విల్లింగ్ ఇచ్చిన టీచర్ల కౌన్సిలింగ్ రేపు మధ్యాహ్నం నిర్వహించబడును, 30శాతం డైరెక్టు అభ్యర్థులకు సర్టిఫికెట్‌ల పరిశీలన రేపు ఉదయం, 18న కౌన్సిలింగ్ నిర్వహించబడును, అర్హత దృవీకరణపత్రాలు, నకలు పత్రాలు ఒకసెట్ తీసుకురావాలి. జిల్లాలో స్కూల్ అసిస్టెం ట్ ఖాళీల లిస్టును తెలిపారు. మాథ్స్ జిల్లా పరిషత్ 85, ప్రభుత ్వ 03, ఫిజికల్ సైన్స్ 37, ప్రభుత్వం 03, బయలాజికల్ సైన్స్ 52, ప్రభుత్వం 02, సాంఘీక శాస్త్రం 61, ప్రభుత్వ 02, ఇంగ్లీషు 97, ప్రభుత్వ 04, తెలుగు స్కూల్ అసిస్టెంటు 65, ప్రభుత్వ 6, హింది 50, ప్రభుత్వ 04, ఖాళీలున్నాయని వీటికి కౌన్సిలింగ్‌కు ఏర్పాటు చేశామన్నారు. ప్రమోషన్ల కౌన్సిలింగ్ కోసం అధికారులను నియమించారు. మాథ్స్, ఫిజికల్ సైన్స్ కోసం కర్నూలు డిఇఓ రంగారెడ్డి, డిప్యూటి డిఇఓ హనుమంత రావు, ఎడి సామేల్‌పాల్ బృందం, బయలాజికల్ సైన్స్, ఇంగ్లీషు సబ్జెక్టులకు నంద్యా ల డిఇఓ అనురాధ, డిప్యూటి డిఇఓ మహాబూబ్‌బేగ్ బృందం. సోషల్ స్టడిస్, తెలు గు, హిందీ సబ్జెక్టలకు నంద్యాల డిఇఓ అఫీసు ఎడి గోపాల్, డోన్ డిప్యూటి డిఇఓ క్రిష్టఫర్, అధోని డిపూ ్యటి డిఇఓ సుకుమార్‌ల బృందం కౌన్సిలింగ్‌కు బాధ్యతలు వహి స్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు కౌన్సిలింగ్‌కు హాజ య్యే విధంగా అయా మండల విద్యాశాఖాధికారులు చర్యలు చేపట్టాలని అదేశాలు జారీచేశారు.

## గంగా నదిలో

# ప్రత్యేక పూజలు చేసిన పీఠాధిపతి

**- త్వరలోనే శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ప్రారంభం**

**మంత్రాలయం,జనవరి 16,ప్రభాతవార్త:** ఉత్తర భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన హరిద్వార్‌లో ప్రవహిస్తున్న పవిత్ర గంగానదిలో మంత్రాలయం శ్రీ రాఘవే ంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. గంగానదిలో పవిత్ర పుణ్యస్నానమాచరించి, మంగళ హారతిని గంగానదిలో వదిలారు. అనంతరం హరిద్వార్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రాఘవేంద్రస్వామి మఠం నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరలోనే మఠం నిర్మాణ పనులను పూర్తిచేసి మఠాన్ని ప్రారంభిస్తామని పీఠాధిపతి పేర్కొన్నారు.



## విద్యతో ఏదైన సాధించవచ్చు..!

### - ప్రతిఒక్కరు కష్టపడే తత్వాన్ని అలవరచుకోవాలి..- ఎస్ఐ భూపాలుడు



**దేవనకొండ,జనవరి 16,ప్రభాతవార్త :** విద్యతో ఏదైనా సాధించవచ్చని ఎస్ఐ భూపాలుడు,కర్నూలు త్రీటౌన్ ఎస్ఐ ఏపి శ్రీనివాసులు,సిఐటియు రాష్ట్ర నాయకులు డి గౌస్ దేశాయ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్‌లు అన్నారు. మండలంలోని పి కోటకొండ గ్రామంలో సంక్రాంతి సంబరాలను డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు,సిఐటియు ఆద్వర్యంలో కరాటే,కబడ్డీ ముగ్గుల పోటీలను రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి సంజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంఘాల ఆద్వర్యంలో కోటకొండ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. అందరు కష్టపడే తత్వాన్ని అలవరచుకుంటే తమ కుటుంబాలు,ప్రాంతం,రాష్ట్రం,దేశం బాగు పడతాయని పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో నిరక్షరాస్యత వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని కావున అందరూ తమ పిల్లల్ని బాగా చదివించుకోవాలని సూచించారు. కరాటే శిక్షణ పొందిన గ్రామ బాలురు,యువకులు,కబడ్డీ,ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు గురుశేఖర్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజు లోకేష్,సిఐటియు మండల కార్యదర్శి అశోక్,గ్రామపెద్దలు విజయ్‌కుమార్, హనుమంతరెడ్డి,సర్పంచ్ లింగన్న,అలంకొండ వెంకటేష్,రంగస్వామి,సిఐటియు నాయకులు సుభాన్ రఫి,గోవిందు,మల్లి, రాముడు,హుస్సేన్,లక్ష్మణస్వామి,అలిపిర,కౌలుట్లయ్య,డివైఎఫ్ఐ నాయకులు ఓంకార్,మహబూబ్ భాషా,నాగరాజు,శ్రీకాంత్,శివరాముడు,షకీల్,శివ,రామాంజి,మిన్నెల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

### - ఇష్టదైవాలకు పూజలు నింగికి ఎగిరిన గాలిపటాలు



**కోవెలకుంట్ల,జనవరి 16,ప్రభాతవార్త :** హిందువు పండుగల్లో ప్రదానమైన పండుగ అయిన సంక్రాంతి పండుగను ఘనంగా జరుపున్నారు. స్త్రీలు ఇల్ల ముంగిట పెద్ద పెద్ద ముగ్గులు వేసి ఇంటి ముంగిట అలంకరించారు. అటు తర్వాత వారికి ఇష్ట దేవాలైన గుడులకు వెల్లిన భక్తి శ్రద్ధలతో పూజులు చేశారు. ముఖ్యంగా కోవెకుంట్ల పట్టణంలోని రంగ రాజుపేట ప్రజలకు సోమవారము సంక్రాంతిని అచరించారు. ఈపేటలో ఉన్నర శ్రీపాండురంగ స్వామి సోమవారము పారువేటకు బయలు దేరముతో అ పేటలో సం క్రాంతిని జరుపుకున్నారు. వారి పారువేటకు బయలు దేరక ముందు గుడికి వెల్లి పూజలు చేశారు. అనాది నుండి సంక్రాంతి రోజున గుడి ఉన్నర పాండురంగడు పారువేట అంటే అందులో ఉన్న విగ్రహాలను ఎత్తుకుని సొదరదిన్నె,అమడాల గ్రామాలకు ఊరేగింపుగా వెల్లి తిరిగి స్వామి గుడికి చేరుకుంటారు అమడాల, సొదరదిన్నె గ్రామాల్లో కూడా సోమవారమేసంక్రాంతిని అచరించారు. రెండు గ్రామాల్లో పూజలు అందుకు కున్నస్వామి రాత్రికి తిరిగి గుడి చేరుకోవడము జరిగిందిఅదివారము చేసిన ప్రజలకు వారి వారి ఇష్టదైవాల గుడుల్లో పూజలు చేశారు. పండుగను పురస్కరించుకుని పిల్లలు బారీ గాలి పటాలను ఎరుగ వేశారు ఏ భవనము మీద చూసిన గాలిపటాలే కనిపించాయి.

## పండుగ పూట కూడ నీళ్లు ఇవ్వరా!

### - కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామంటే నీళ్లు వదిలే అతను వద్దాన్నారు

### - గత రెండు నెలలుగా తాగునీటికి పివి నగర్ వాసులు కట కట



**నంద్యాల, జనవరి 16, ప్రభాతవార్తః** పండుగ పూట కూడ తాగునీరు లేక విలవిలలాడుతున్న ఆ కాలనీవాసుల ప్రజలు అంతా ఇంత కాదు ఉన్న బోరిగింగ్ చేడిపోయి రెండు నెలలు అయింది. కనీసం రిపేరికి నోచుకోలేదు. ఊరిబయట ఉన్న ప్రాంతానికి వెళ్లి నీళ్ల తెచు చ్కోవాల్సిన పరిస్థితి ఉందని పట్టణంలో ఒక భాగమైన పివి నగర్ కాలనీ వాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ నాడు కూడ తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. కాలనీవాసులకు తాగునీటి కోసం అనేక ఇబ్బందులుపడుతున్నా ఏవరు పట్టించుకోకపోవడం విశేషం. మేం కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని ఓ మహిళ నీళ్ల వదిలే వ్యక్తికి చెప్పగా అతను వద్దు వద్దు మేం చేస్తాంలే అని చెప్పారని మహిళ వాపోయింది. రాత్రి అయితే అప్రాంతమంతా కంపోస్టు వచ్చే దుర్వాసనతో అల్లాడుతున్నామని వాపోయారు. కాల్వలు శుభ్రం చేయరు, తాగునీటికి కట కటగా ఉంది. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం ఇలా వస్తారు, అలా వెళ్తారు మా తాగునీటి సమస్య పట్టించుకోరా అంటూ వాపోయారు. వాటర్ ట్యాంకు కూడ రెండు రోజులకోక సారి వచే ్చదని పండుగ రోజు కూడ రాకపోడంతో తాగునీటికి అవస్థలు పడ్డామని పేర్కొన్నారు. 6 గంటలు దాటితే రోడ్డుమీద ఉండలేని పరిస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. మా సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరు కార్యాలయం ఎదురుగా నిరసన వ్యక్తం చేస్తామని మహిళలు వాపోతున్నారు.

## సంక్రాంతి సంబరాలు - ముగ్గుల మయంగా వీధులు'



**కొలిమిగుండ్ల, జనవరి 16, ప్రభాతవార్త :** తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి సంబరాలను మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ఇళ్లముందు కళ్లాపు చల్లి వీధుల్లో రంగవల్లులను రంగురంగుల కలర్లతో రంగరించారు. ఒకరిపై మరోకరు పోటీనా అన్నచందంగా రంగురంగుల ప్రత్యేకమైన ముగ్గులతో వీధులన్నీ మహిళలు రంగులమయం చేశారు. మరోవైపు పలు గ్రామాల్లో మహిళలకు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు ఏర్పడు చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండలకేంద్రమైన కొలిమిగుండ్ల లలితాసుందరేశ్వరస్వామి అలయం, శ్రీషిరిడీసాయి మందిరం, లక్ష్మీనరసింహస్వామి అలయం తదితర అలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. దీంతో అయా అలయాల్లో సందడి వాతావరణం నెలకొంది.

## 28న జరిగే ప్రజా ప్రధర్శనను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,జనవరి 16,ప్రభాతవార్త:** ఐకాన్ బ్రిడ్జి వద్దు బ్రిడ్జ కం బ్యారేజ్ నిర్మించాలని కోరుతు ఈ నెల 28న రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రాయలసీమ ప్రజా ప్రదర్శనను జయప్రదం చేయాలని బిజెపి నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొండెపోగు చిన్న సుంకన్న, గూడూరు రవికుమార్‌రెడ్డి, న్యాయవాది మధు ఆధ్వర్యంలో బైరెడ్డి ఇంటి నుండి పటేల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రజా ప్రదర్శన పోష్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చట్టా మేరళ, గూడూరు శివారెడ్డి, సురేష్, సాయి, మహేష్, శ్రీకాంత్‌రావు, మోహాన్‌కుమార్, నాగన్న, రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ ప్రతి కార్యకర్తకు

# అండగా ఉంటుంది

**కౌతాళం, జనవరి16, ప్రభాతవార్త ;** బీజేపీ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, బీజేపీ పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఫ్యాక్షనిస్టు రాజకీయాలకు దూరంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆదోని డివిజన్ ఇన్‌చార్జి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన కౌతాళంలో ఈడిగ శివకుమార్‌గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని సంతాప సభను ఏర్పాటు చేశారు. గత వారం రోజులక్రితం శివకుమార్‌గౌడ్ హత్యకు గురైన విషయం విధితమే. శివకుమార్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని బీజేపీ ఆదేశాల మేరకు ఆయనకు ఘన నివాళులు అర్పించాలని ఆదోని డివిజన్ ఇన్‌చార్జి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తంరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుకు అక్కమ్మతోట రామకృష్ణ, మంత్రాలయం నియోజకవర్గంలోని వివిధ మండలాల బీజేపీ నాయకులు, గ్రామాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు. శివకుమార్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ఎవరికి ఏ కష్టం వచ్చినా సరే వారికి అన్నివేళలా ఆదుకుంటామన్నారు. లాగే ఎవరైతే శివకుమార్‌గౌడ్ హత్యకు పాల్పడినారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శివకుమార్గౌడ్ కుటుంబానికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు.. శివకుమార్‌గౌడ్ కుమారుడు పేరు మీద ఎల్ఐసీలో రూ.లక్ష ఫిక్ స్డ్ డిపాజిట్ చేయడం జరిగిందని చెప్పారు. కార్యకర్తలను అన్నివేళలా ఆదుకుంటామని, బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, బీజేపీ కోసిగి మండల అధ్యక్షులు పెండేకల్ రాముడు, బీజేపీ మండల నాయకులు ఈడిగ హనుమంతుగౌడ్, బీజేపీ మైనార్టీ ఉపాధ్యక్షులు మైబు, కామవరం వెంకటరెడ్డి, చిరుతపల్లి ఈరన్న, గుడికంబాల్ శ్రీనివాసులు, బీజేపీ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు నభి, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాముడు, నియోజకవర్గంలోని బీజేపీ కార్యకర్తలు, మండలంలోని బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఉద్యమ అభ్యర్థులను గెలిపించండి

### - సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ



**ఆలూరు,జనవరి 16,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఉద్యమ అభ్యర్థులైన పోతుల నాగరాజు,కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక జ్యోతిబసు భవన్‌లో ప్రజాసంఘాల సమావేశం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పి హనుమంతు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు చేసుకున్న వారందరికి అభినందనలు తెలిపారు. గత మూడున్నరేళ్లుగా విద్యారంగంలో అనేక సమస్యలు సంక్షోభాలు ఎదురయ్యాయన్నారు. యూనివర్సిటీలకు నిధులు,నియామకాలు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అధికార పక్షం అయి ఉండడం వల్ల సమస్యలను పరిష్కరించే భాధ్యత అటు నుంచి కనీసం సమస్యలను గుర్తించలేని స్థితిలో ఉన్నాడన్నారు. ఈ యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ ఫలితాలు గాని,కరోనా కాలంలో ఆన్‌లైన్ క్లాసుల పేరిట విద్యార్థుల అటెండెన్స్ తీసుకుని వేలమంది విద్యార్థులను డిటెన్షన్ చేస్తుంటే నోరు మెదపలేని పరిస్థితిలో గతంలో ఎన్నుకున్న ఎమ్మెల్సీలు ఉన్నారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రాయలసీమ సమస్యల మీద చట్టసభల్లో కనీసం ఒక్క రోజు కూడా మాట్లాడలేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పిడిఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థులుగా బరిలో దిగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భూపేష్,యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు కాశీం,సురేష్,ఎస్‌టియు నాయకులు నాగరాజు,ఉపాధ్యాయులు,ప్రజాసంఘాల నాయకులు కృష్ణ,వెంకటేష్,బాలకృష్ణ,రంగస్వామి, ఈరన్న,మైనా,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి16,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి హైదరాబాధ్ వాస్తవ్యులు వేమనచెంచు మురళీ దంపతులు రూ.1,00,116/-లు,అదే విదంగా నెల్లూరు వాస్తవ్యులు ఏండులూరు శివవాసుదేవసింగ్ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు ఇరువురు దాతలు విడివిడిగా విరాళము దేవస్థానం పర్యవేక్షకులు వెంకటేశ్వరరావుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



**దేవనకొండ,జనవరి 16,ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొం దిస్తాయని సిని మాటోగ్రాఫర్ వడ్డే రాజు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా దేవనకొండ వాలీబాల్ యూత్ ఆద్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినిమాటోగ్రాఫర్ వడ్డే రాజు పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. క్రీడలు ఆడేటప్పుడు క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి గుణపాఠం నేర్పుతుందని కావున ఓడినప్పుడు కుంగిపోకుండ రెట్టింపు ఉత్సాహంతో ఆడాలన్నారు. అనంతరం మొదటి బహుమతిని చిన్న టీంకు దాత గాజుల ప్రదీప్(షార్ట్‌ఫిలిం డైరెక్టర్),రెండో బహుమతిని రాజు టీంకు దాత వాలీబాల్ యూత్,మూడో బహుమతిని సురేష్ టీంకు దాత ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ విజయ్,నాల్గో బహుమతిని గణేష్ టీంకు దాత ప్రేమ్ చాయ్ మేనేజ్‌మెంట్(టర్నింగ్) వారు ఇవ్వగా వడ్డే రాజు బహుమతులను ప్రధానం చేశారు.

## అక్రమాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలా..!

### - బిజెపి ఇంచార్జ్ ఈడిగ రంగాగౌడ్



**పత్తికొండ,జనవరి 16,ప్రభాతవార్త :** అక్రమాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలా అని పత్తికొండ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ ఈడిగ రంగాగౌడ్ అన్నారు. వైకాపా నాయకుల దాడితో గాయాలపాలైన కోటి యాదవ్‌ను సోమవారం ఈడిగ రంగాగౌడ్ కర్నూలు ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం పత్తికొండ పట్టణంలో పార్టీ మండల అధ్యక్షుడు శంకరయ్య ఆచారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి మండల పాఈర్ట అధ్యక్షులు కోటి యాదవ్ గ్రామంలో జరుగుతున్న అక్రమాలతో పాటు మండలంలో జరుగుతున్న అనేక అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తూ మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుండడంతో జీర్ణించుకోలేని వైకాపా నేతలు కొందరి ప్రోత్బలంతో కోటి యాదవ్ స్వగ్రామమైన శ్రీ రంగాపురంలో ఆదివారం కొందరు వైకాపా నాయకులు వైకాపా గూండాలు వారి కుటుంబ సభ్యుల ఎదుటనే దాడికి పాల్పడి రాళ్లు,కట్టెలతో కొట్టడంతో పాటు నిన్ను చంపేస్తామంటూ రాడ్లతో వెంబడించి హత్యాయత్నానికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. కోటి యాదవ్‌పై హత్యాయత్నానికి పాల్పడడంతో తప్పించుకున్న కోటి యాదవ్ కుటుంబ సభ్యులతో వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయాన్ని ఫిర్యాదు చేశారన్నారు. అయితే అధికారుల అండదండలతో పోలీసులను లోబరుచుకుని హత్యాయత్నం కేసు నమోదు చేయకుండ అడ్డుకట్ట వేయడంతో పాటు ఇద్దరిపై కౌంటర్ కేసు నమోదు చేసే విధంగా ఒత్తిడి తీసుకురావడంలో అంతర్యమే మిటని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా పార్టీ అధ్యక్షుడు రామస్వామితో చర్చించి జరిగిన విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేసేందుకు పార్టీ ప్రయత్నం చేస్తుందని వివరించారు. బిజెపి పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర సభ్యులు దండి మల్లికార్జున,సీనియర్ నాయకులు పూనా మల్లికార్జున,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు సిసి రంగన్న,పార్టీ మండల అధ్యక్షుడు శంకరయ్య చారి,కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి గోరంట్ల,సీనియర్ నాయకులు అడ్వకేట్ నాగేష్,లీగల్ సెల్ పత్తికొండ కన్వీనర్ అడ్వకేట్ భాస్కర్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు,నాయకులు మిలిటరీ హుస్సేన్, పులికొండ చంద్రన్న,హేమంత్ పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు సి.ఐ.చర్యలు




**ఆత్మకూరు(కొత్తపల్లి),జనవరి 16,ప్రభాతవార్త:** ఆత్మకూరులో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు పట్టణ సి.ఐ.సుబ్రమణ్యం చర్యలు చేపట్టారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి ఆత్మకూరు పట్టణ నడి మధ్య నుండి వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగి పోతుండడంతో పాటు 120 గ్రామాలకు వ్యాపార కేంద్ర బిందువు కావడం వలన ప్రతి రోజు వందల సంఖ్యలో జనాభా ధ్విచక్ర వాహనాలపైన అతి వేగంగా మద్యం సేవించి నడిపేవారు, ఇతరులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. దీనిపై అనేక సార్లు పోలీసులు వాహనాదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానాలు విధించినప్పటికి ఎలాంటి మార్పులు రాక ప్రమాదాలు అధికమయ్యాయి. దీంతో పట్టణ సి.ఐ. సుబ్రమణ్యం ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. సి.ఐ. ఎస్సై కృష్ణమూర్తితో కలిసి ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించారు. మొదటగా కరివేన గ్రామ పరిధిలో గల ఆర్డీఓ కార్యాలయం, ఫారెస్ట్ చెక్‌పోష్టు, ఉర్దు పాఠశాల, శ్రీశైలం రహదారిలో గీతాభవన్ హోటల్, శ్రీపతిరావుపేట అడ్డరోడ్డులను ప్రమాద ప్రాంతాలుగా గుర్తించి బారీకేడ్లు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లలో వేగ నియంత్రణ అడ్డుకట్టలు, రంబుల్ స్కిప్ట్‌లు, రేడియం రిఫలెక్టర్లు, బారీకేడ్లు, సిసి కెమరాలు, ప్రమాదాల హెచ్చరిక ఫలకాలుఏర్పాటు చేశారు. అలాగే వాహనాలను నిర్లక్ష్యంగా నడిపేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్‌డ్రైవ్‌పై అకస్మిక తనిఖీలు ముమ్మురం చేస్తామని సి.ఐ.సుబ్రమణ్యం తెలిపారు.

## ముగ్గుల పోటీలు నిర్వహణ..



**పత్తికొండ,జనవరి 16,ప్రభాతవార్త :** మండలంలోని దూదేకొండ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య హాజరై పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత సంస్కృతి,కళా సంప్రదాయాలను ఎప్పటికీ మరువకూడదన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపి రైతుసంఘం నాయకులు గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం తాలుక కార్యదర్శి పెద్ద ఈరన్న,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,గ్రామ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## తంగరడోనలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ఆస్పరి,జనవరి 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామ పంచాయతీ సర్పంచ్ శంకరమ్మ ఆద్వర్యంలో నిర్వహించిన జగనన్న సంక్రాంతి సంబరాలలో భాగంగా స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 35మంది పాల్గొన్నారు. ఇందులో 10మందిని విజేతలుగా నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో ఉండే ప్రతిభను బయటకు తీసేందుకే పోటీలు నిర్వహించామన్నారు. గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఆడపడుచుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మహిళలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పి రంగన్న,సచివాలయ కన్వీనర్ రాజన్న, దస్తగిరి,వెంకటేష్,నల్లన్న,రంగన్న,వాలంటరీలు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి గాయాలు



**పాములపాడురూరల్,జనవరి16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామసమీపంలోని పంటపొలాల్లో ఎలుబంటి దాడిచేసిన సంఘటనలో సాంబ అనేవ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు .గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని జంగాలపేటకు చెందిన సాంబ పంటపొలం వద్దకు వెళ్లగా ఎలుగుబంటి దాడిచేసినట్లు తెలిపారు.మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం గాయపడ్డ సాంబను గ్రామస్థులు వైద్యశాలకు తరలించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి పారువేట ఉత్సవం



**మిడుతూరు, జనవరి16, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి పారువేట ఉత్సవం గత ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. మకర సంక్రాంతి పండగను పురస్కరించుకుని స్వామి గజ, అశ్వవాహనదారుడై పల్లకిలో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపుగా తిరిగి దేవాలయానికి చేరుకున్నారు. సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ గ్రామోత్సవ కార్యక్రమానికి పురోహితులు వెంకటేశ్వరతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మాచాపురంలో గడప గడపకు కార్యక్రమం

**దేవనకొండ,జనవరి 16,ప్రభాతవార్త :** నేడు మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గౌరీదేవి సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు హాజరవుతున్నట్లు తెలియజేశారు. కావున ఆయా శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## నూతన గురువుగా మలే జోజప్ప



జోజప్పను అభినందిస్తున్న దృశ్యం

**ఆదోనిలీగల్, జనవరి16, ప్రభాతవార్త ;** ఆదోని విచారణలో గురుశ్రీ మలే జోజప్ప నూతన గురువుగా ఎంపికయ్యారు. పునీత ఆంతోనీ మరియు క్లారెట్ సభకు నెల్లూరు పీఠాధిపతుల ఘన శ్రీశ్రీశ్రీ ఎం.డి.ప్రకాశం వారిచే గురువుగా ఈనెల 9వ తేదీన అభిషేకం పొందారు. సోమవారం ఆదోని విచారణలో ఉన్న దేవాలయాల్లో పూజ సమర్పించారు. పూజా అనంతరం విచారణ ప్రజలు నూతన గురువులను సన్మానించారు.

## సంక్రాంతి పండుగ వేడుకలు



**వెల్దుర్తి, జనవరి16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తితో పాటు గ్రామాల్లో ఆదివారం సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కొత్తఅల్లుల్లను పండుగకు పిలుచుకొని పిండివంటలు చేసిపెట్టి, భక్తిశ్రద్ధలతో చిన్నారులు మొదలుకొని యువత, కొత్తజంటలు, వృద్దులు కొత్తబట్టలు ధరించి ఆలయాల్లో పూజలు చేశారు. మండలంలోని కొంతమంది రైతులు బోర్లకింద తాము పండించిన పంటలను ఇళ్లకు చేర్చారు. యుక్తవయస్సు అమ్మాయిలు, చిన్నారులు సైతం ఇళ్లముంగిట రంగులతో ముగ్గులు వేశారు.

--పాలక, ప్రతిపక్షనేతలు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు... మండలంలోని పాలక, ప్రతిపక్షనేతలు మండల ప్రజలకు ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, ఎంపిపి బొమ్మన సరళారవిరెడ్డి, జడ్పీటిసి సుంకన్న. ప్రతిపక్షపార్టీల నాయకులు సైతం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



విజేతలకు బహుమతులు అందచేస్తున్న నబీరసూల్

**తుగ్గలి, జనవరి 16, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా ప్రతి పల్లెలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మండల పరిధిలోని రామలింగయ్య పల్లె గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆ గ్రామ సిపిఐ నాయకుడు నబీ రసూల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలు ప్రతి ఏటా రంగురంగుల రంగవల్లులతో ఆ గ్రామ మహిళలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో 23మంది మహిళలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఐదు బహుమతులను ఎంపిక చేయడం జరిగిందని గెలుపొందిన విజేతలకు పట్టు చీరలను అందచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు నబీ రసూల్ మాట్లాడుతూ ముగ్గుల వేయడం ఒక కళ అని అలాంటి కలవలన మన సంస్కృతి, సంప్రదాయాలు గౌరవించబడతాయని ఆయన అన్నారు. న్యాయ నిర్ణేతలు రాధమ్మ, ఝాన్సీ, చామంతిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ సూర్యనారాయణ, ఎం నబీసాహెబ్, సలాం, రంగయ్య, సుధాకర్‌తో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ప్రాతకోటలో కనుల పండుగగా రథోత్సవం

**పగిడ్యాల, జనవరి 16, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటవెలసిన శ్రీఅన్నపూర్ణ, శ్రీకాశీశ్వర, శ్రీనందీశ్వర, స్వాముల వారి రథోత్సవ కార్యక్రమంలో ఆదివారం రాత్రి 7.30 గంటలకు కనుల పండుగగా జరిగింది. రథోత్సవ కార్యక్రమానికి ముందుగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి , నందికొట్కూరు మాజీ ఎంపిపి ప్రసాదరెడ్డి, సర్పంచ్ పిట్టల శేషమ్మలకు సర్పంచ్ పిట్టల శేషమ్మ, డాక్టర్ నాగశేషులు టిడిపి నాయకులకు అలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం దుశ్శాలువలతో వారిని సాంప్రదాయం ప్రకారం ఇఓ అధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం ఏపీ శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ శివరామకృష్ణారెడ్డిలకు అలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారికికూడాను సాంప్రదాయం ప్రకారం ఇఓ అధ్వర్యంలో సన్మానం చేశారు. రథోత్సవ కార్యక్రమంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పాల్గొన్నారు. రథోత్సవ కార్యక్రమానికి సమీప గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో అలయ ప్రాంగణం కిక్కిరిసిపోయాయి. భారీసంఖ్యలో మహిళలు హాజరుకావడంతో అలయాలు కలకలలాడాయి. పార్టీలకు అతీతంగా రథోత్సవంలో పాల్గొనడం గమనార్హం. సంక్రాంతి తిరుణాలల్లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగుండా ముందు జాగ్రత్తగా ఉన్నతాధికారుల అదేశాలమేరకు ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున అధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున, మిడుతూరు, బ్రహ్మణ కొట్కూరు ఎస్ఐలు ప్రత్యేక పోలీస్ బలగాలు మోహరించాయి.

### నిరుద్యోగులను నట్టేట ముంచిన

# నెట్‌సెంటర్ యజమాని

- పోలీసులను ఆశ్రయించిన భాధితులు
- న్యాయం చేయక పోతే ఆత్మహత్యలే శరణ్యం అంటున్న భాధితులు







**నందికొట్కూరు, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు కల్పించిన అవకాశాన్ని నెట్ సెంటర్ యజమాని నట్టేట ముంచడం ద్వారా చేజారి పోవడంతో వారి భాధలు వర్ణణాతీతం. ప్రభుత్వం డిసెంబర్ 26న ఎస్సై మరియు పోలీసు ఉద్యోగాలకు ఖాళీగా ఉన్న పోష్టులకు నోటఫికేషన్ విడుదల చేసింది. దీంతో నిరుద్యోగులు తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పట్టణంలోని కాలేజి రోడ్డులో ఉన్న అమీర్ నెట్ సెంటర్‌లో దాదాపు 200 మంది ఎగ్జామ్ ఫీజు రూ.300 మరియు నెట్ చార్జ్ రూ.100లు మొత్తం నాలుగు వందల రూపాయలతో దరఖాస్తులు చేసుకున్నారు. అయితే నెట్ యజమాని అమీర్ ఇక్కడే తన చేతి వాటాన్ని చూపాడు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన నిరుద్యోగులతో ప్రస్తుతం నెట్ సరిగా లేదు అప్లికేషన్ ఫీజు ఇచ్చి వెళ్ళండి నేను అప్లై చేస్తానని నమ్మబలికి వారి నుంచి మొత్తాన్ని తీసుకొని స్వాహా చేశాడు. వారు వచ్చి రశీదు అడగగా ఒకరికి తెలియకుండ మరొకరికి ఫేక్ రిషిప్ట్‌లు ఇచ్చాడు, ఇదేమి తెలియని నిరుద్యోగులు సెల్‌కు మెసేజ్‌లు రాకపోయిన పట్టించుకోలేదు. ఈ నెల 12న హాల్ టికెట్లు వెలువడ్డాయి. ధరఖాస్తులు చేసుకున్న వారు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెళ్ళగా అసలు దరఖాస్తులే చేసుకోలేదని ఫేక్ రిషిప్ట్ అని తెలడడంతో భాధితులు లబోదిబో మంటు పోలీసులను ఆశ్రయించారు. తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు కూడ సమయం లేదని తమకు న్యాయం చేయాలని లేక పోతే ఆత్మహత్యలే శరణ్యమని వారు వాపోయారు. ప్రభుత్వం తిరిగి ఎప్పుడు నియామకాలు చేపడుతుందో తెలియదని, ఇదే చివరి అవవకాశమని భావించి వేలకు వేలు చెల్లించి కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందామని వారు తెలిపారు. దీంట్లో కొంత మంది వయస్సు దాటి పోతుందని పోలీసుల వద్ద కన్నీరు కార్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని పోయి తమకు న్యాయం చేయాలని, నెట్ సెంటర్ నిర్వాహాకునిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పోలీసులు భాధితుల ఫిర్యాదుతో నెట్ సెంటర్ యజమాని అమీర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లుగా తెలిపారు.

## కనుమ సందర్భంగా గోపూజ మహోత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి16, ప్రభాతవార్త :** కనుమ పర్వదినాన్ని పురస్కరించుకోని దేవస్థానం సోమవారం నాడు ఆలయప్రాంగాణంలోని శ్రీ గోకులంలోనూ మరియు దేవస్థానం గో సంరక్షణశాలలోనూ ప్రత్యేక గోపూజ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న పాల్గోన్నారు. ఈ విశేష కార్యక్రమంలో ముందుగా ఆలయంలోని శ్రీగోకులం వద్ద లోక కల్యానాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండింతులు పూజ సంకల్పాన్ని పఠించారు. తదుపరి విశేష పూజలు, గోవులకు సంప్రదాయబద్ధంగా పూజాదికాలు నిర్వహించడం జరిగింది. కాగా మన వేద సంస్కృతిలో గొవుకు ఎంత విశేషస్థానం ఉంది. అంతే కాకుండా గోపూజను అచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని శాస్త్రాలు పేర్కంటున్నాయి.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామి పారువేట ఉత్సవం'



**కొలిమిగుండ్ల, జనవరి 16, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల కొండపై వెలసిన ప్రసిద్ధ శ్రీలక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అలయ ప్రధాన అర్చకులు రాఘవయ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన పుర వీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామపెద్దలు రిటైడ్ విఆర్ఓ పేరం సత్యనారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పేరం నాగేశ్వరారెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ తదితరులు పారువేట ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాతను స్పృసించిన సూర్యకిరణాలు



**బనగానపల్లె, జనవరి16, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన ప్రఖ్యాత గాంచిన శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో సోమవారం అద్భుతం చోటు చేసుకుంది. మకర సంక్రమణ ఉత్తరాయణ పుణ్యకాలంలో సోమవారం సూర్యకిరణాలు అమ్మవారి మూలవీరాట్‌ను స్పృసించాయి. సూర్యగమనం వల్ల ఉత్తరాణ దక్షిణాయాన కాలాలు ఏర్పడుతుంటాయి. ఇందులో భాగంగా మకర సం క్రమణం రోజు నుంచి ఉత్తరాణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ప్రతి ఏటా మకర సంక్రాంతి నుండి మూడు రోజుల పాటు సూర్యకిరణాలు శ్రీ చౌడేశ్వరిమాత మూలవీరాట్‌ను స్పృశిస్తాయి. ఈ అరుదైన సంఘన సోమవారం నాడు చోటు చేసుకుంది. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సూర్యోదయ కాలంలో సూర్యకిరణాలు అమ్మవారి మూలవీరాట్ మీద ప్రసరించడంతో అమ్మవారి విగ్రహం తేజోమయంగా భక్తులకు దర్శనమిచ్చింది. అక్కడున్న భక్తులు అమ్మవారి విగ్రహం మీద కిరణాలు ప్రసరించిన సమయంలో ఆ దృశ్యాన్ని సెల్‌ఫోన్ల ద్వారా చిత్రీకరించారు.

## కన్నుల పండుగగా లక్ష్మి చెన్నకేశవస్వామి పార్వేట ఉత్సవం



పార్వేట ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**గడివేముల, జనవరి16, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో కనుమ రోజున సోమవారంనాడు లక్ష్మి చెన్నకేశవస్వామి పార్వేట ఉత్సవం కన్నుల పండగగా జరిగింది. ముందుగా స్వామి వారిని పురవీధులగుండా మేళతాళాల మధ్య ఊరేగించి గడివేములలోని పంచముకి ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఉంచి పార్వేట ఉత్సవాన్ని ప్రారంభించారు. గ్రామపెద్దలు, మహిళలు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్వేట ఉత్సవం కార్యక్రమంలో యువకులు పాల్గొని గొర్రెను పట్టుకుని సొంతం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని గ్రామంలోని వీధులగుండా ఊరేగింపు నిర్వహించారు. అలాగే గడిగరేవుల గ్రామంలో దుర్గా సమేత భోగేశ్వరస్వామి పార్వేట గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి కనుమ సందర్భంగా గ్రామస్తులందరూ కొత్త ధాన్యాలతో, పిండివంటలు చేసి మూట పెద్దమ్మతల్లి, సుంకలమ్మ తల్లి దేవాలయంలో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## గుర్రాన్ని ఢీకొన్న బైక్..గుర్రం,వ్యక్తి మృతి..!



**ఆలూరు రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హులేబీడు గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి గుర్రం-బైక్ ఢీకొని రామాంజినేయులు(22)అనే యువకుడు, గుర్రం అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు తుంబళబీడు గ్రామానికి చెందిన శకుంతలమ్మ, కీ.శే ఈరన్న దంపతులకు కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు రామాంజినేయులు ఏడాది క్రితం పెద్దహోతూరు గ్రామానికి చెందిన సుశీలతో వివాహమైంది. వీరికి ఉన్న రెండెకరాల పొలాన్ని పండించుకుంటూ, కూలి పనులు చేసుకుంటూ జీవనోపాధి సాగించేవారు. రామాంజినేయులు దంపతులకు ఏడాది కూతురుకి ఆరోగ్య పరీక్షల కొరకు ఆలూరు ఆసుపత్రికి వెళ్లి తమ గ్రామానికి తిరిగి వస్తుండగా హులేబీడు గ్రామ సమీపంలో మారెమ్మ గుడి దగ్గర దర్గాకు చెందిన గుర్రం..బైక్ ఢీకొని రామాంజినేయులు, గుర్రం అక్కడికక్కడే మృతిచెందగా, భార్య సుశీల, కూతురుకు తీవ్ర గాయాలు కావడంతో ఆలూరు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఆదోని ఆసుపత్రికి వైద్యులు రెఫర్ చేశారు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదచాయలు నెలకొన్నాయి.

## సీనియర్ కార్యకర్త యోగక్షేమాలు అడిగిన బిసి



సీనియర్ టిడిపి నాయకుడు పుల్లారెడ్డిని పరామర్శించిన బిసి

**గుంజలపాడు(కోవెలకుంట్లల), జనవరి 16, ప్రభాతవార్త :** వయోబారముతో ఉన్న సీనియర్ తెలుగు దేశం పార్టి కార్యకర్త గుంజలపాడు పుల్లారెడ్డి మాజీ యంయల్ఎ, నెల్లూరు, ఒంగోలు జిల్లా కోఆర్డినేటరు బిసి జనార్ధనరెడ్డి పరామర్శించారు. కోవెలకుంట్ల మండలంలోని గుంజలపాడు గ్రామంలో సీనియర్ తెలుగు దేశం నాయకుడు గాలిపుల్లారెడ్డి గత కొంత కాలంగా వయోబారముతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. అలాగే గ్రామానికి చెందిన తెలుగు దేశం కార్యకర్త అయిన గోవిందిరెడ్డి తమ్ముడి కుమార్తె పుట్టు రోజు ఈ నెల 18వ తేదిన కావడముతో అ రోజున అయన గుంజలపాడు వస్తానో రానో అనే ఉద్దేశము శనివారమే అక్కడికి చేరుకుని పుల్లారెడ్డిని పరామర్శించి అనంతరము చినార్రికి పుట్టిన రోజు అశిస్సులు అందించారు. ఈయన వెంట తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం


- రథోత్సవంలో పాల్గొన్న అతిరథ మహారథులు

-అధిక సంఖ్యలో భక్తులు - బందోబస్తు చేపట్టిన పోలీసులు



**మంత్రాలయం, జనవరి 16, ప్రభాతవార్త:** భక్తుల ఇలవేల్పు, భక్తులు కోరిన కోరికలు తీర్చే భగవంతుడిగా విరాజిల్లుతున్న రాంపురం శ్రీ రామలింగేశ్వరస్వామిమహా రథోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్తలైన వై.సీతారామిరెడ్డి, వై.బాలనాగిరెడ్డి, వై.ప్రదీప్‌రెడ్డి, వై.ధరణిరెడ్డిల ఆధ్వర్యంలోఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సుప్రభాతసేవ, అభిషేకం, మహా మంగళ హారతి తదితర సేవలు నిర్వహించారు. సాయంత్రం అశేష భక్తుల మధ్య స్వామివారిని గ్రామ పురవీధుల గుండా ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. రాంపురం రెడ్డి సోదరుల నేతృత్వంలో ఈ వేడుకలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించారు. భక్తుల కోలాటాలు, గొరవయ్యల నృత్యాలు తదితర కార్యక్రమాలతో భక్తులు పులకించారు. వేలాదిమంది భక్తుల మధ్య స్వామివారి రథోత్సవం లాగి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ వేడుకలను తిలకించడానికి తరలివచ్చిన భక్తులకు రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం, తాగునీరు కల్పించారు. స్వామివారి రథోత్సవాన్ని తిలకించడానికి కర్ణాటక, తెలంగాణ. మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి వినోద్‌కుమార్, నలుగురు సిఐలు, పదిమంది ఎస్ఐలు 150 మంది సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో శివరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి రూ.25వేలు విరాళం



**బనగానపల్లె, జనవరి16, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి అదే గ్రామానికి చెందిన అవుకు మండలం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాణ్యం భాస్కర్‌రెడ్డి కుమార్తె పాణ్యం సుచరిత రూ. 25వేలు విరాళాన్ని పీఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి మరియు ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులకు తమ వంతు విరాళంగా అందజేసినట్లు దాత భాస్కర్‌రెడ్డి తెలిపారు. విరాళం అందజేసిన భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయం తరుపున పీఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్యన్నదానానికి విరాళాలు

**వెల్దుర్తి, జనవరి16, ప్రభాతవార్త :** స్థానిక జర్నలిస్టు కాలనీలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర సద్గురుసాయినాథ అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యన్నదానానికి విరివిగా విరాళాలు అందించి స్వామి వారి కృపకటాక్షాలకు పాత్రులవ్వాలని దేవాలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటిశ్రీధర్‌శర్మలు అన్నారు. స్థానిక దేవాలయంలో సోమవారం గ్రామపంచాయతీ వార్డుసభ్యులు మెకానిక్ శంకర్ తన పుట్టినరోజు సందర్భంగా నిత్యన్నదానానికి విరాళం అందించి కార్యక్రమంలో పాల్గొని వడ్డించారు. ముందుగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అతనికి దేవాలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపినాథ్‌నాయుడు, చిరంజీవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## వార్తా క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న యం.పి.డి.ఓ.



**వెలుగోడు, జనవరి 16, ప్రభాతవార్త:** స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో యం.పి.డి.ఓ.అమానుల్లా 2023 వార్తా క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల హృదయాలలో వార్తా పత్రిక తనకంటు ఒక ప్రత్యేక స్తానాన్ని సాధించిందని, ప్రజలకు ప్రభుత్వానికి అను సంధానంగా ఉంటు ప్రతి విషయాన్ని నిర్భయంగా తెలియజేస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఓ సయ్యద్‌ఉమర్, సీనియర్ అసిస్టెంట్ ఎల్ భరణకుమారి, హింది పండిట్ అబ్దుల్‌షకూర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా ముగ్గు వేసిన అభిమాని



**నందికొట్కూరు, జనవరి 16, ప్రభాతవార్త:** పట్టణంలోని సాయిబాబా పేటలో అనూష అనే మహిళ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అభిమానంతో భోగి సంక్రాంతి పండుగ సంధర్భంగా జనసేన పార్టీ జెండాను రంగులతో ముగ్గువేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. పవన్ కళ్యాణ్ అంటే తనకు అభిమానమని వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ విజయం సాధించి పవన్ కళ్యాణ్‌ని సి.యం.గా చూడాలనే దృడ సంకల్పంతో పార్టీజెండాముగ్గు వేశానని ఆనంధంతో తెలిపారు.

## రాఘవేంద్రస్వామి సన్నిధిలో కన్నడ నటుడు



**మంత్రాలయం, జనవరి 16, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కన్నడ నటుడు యువరాజ్ కుమార్ కుటుంబ సమేత ంగా సోమవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తిలు ఉన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన హుసేనాపురం సర్పంచి చంద్ర గోవర్ధనమ్మ



**కర్నూలు జిల్లా పరిషత్, జనవరి 16, ప్రభాతవార్త :** వార్త జాతీయ దినపత్రిక 2023 క్యాలెండర్‌ను ఓర్వకల్లు మండలం హుసేనాపురం సర్పంచి చంద్ర గోవర్ధనమ్మ, కాల్వబుగ్గ దేవస్థాన మాజీ చైర్మన్ చంద్ర పెద్దస్వామి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో వార్తకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఒక సంచలన పత్రికగా వార్త నడిచిందన్నారు. వార్త పత్రిక ఎప్పుడు ప్రజల పక్షాన కథనాలు రాస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతుందన్నారు. 23 సంవత్సరాల నుంచి వార్త జాతీయ దిన పత్రిక ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తుందన్నారు. వార్త పత్రిక భవిష్యత్‌లో మరింత ఎదగాలని వాస్తవాలతో కూడిన కథనాలు రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు వారథిగా పని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కర్నూలు విలేకర్లు ఎన్.కె.మధు, బి.వెంకటేశ్వర్లు హుసేనాపురం గ్రామవాసి పొట్టి కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి



**ఆలూరు రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అంగస్కల్ గ్రామానికి చెందిన చిన్నకారు రైతు అరికెర శ్రీనివాసులు(52) ఆదివారం మద్యాహ్నం గుండెపోటుతో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఉదయం పొలానికి వెళ్లిన శ్రీనివాసులుకు గుండెనొప్పిగా ఉండడంతో ఇంటికొచ్చాడని నొప్పి ఎక్కువ కావడంతో బంధువులు, గ్రామస్తులు అంబులెన్స్‌లో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమద్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మి, కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మద్దికెర, జనవరి 16, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. జొలాపురం నారాయణస్వామి (52)అనే వ్యక్తి ఆదివారం బొమ్మనపల్లి దగ్గర జింక అడ్డం రావడంతో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురంలోని సవేరా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. ముగ్గురు కుమార్తెలకు పెళ్లయింది ఒక కుమార్తెకు పెళ్లి కాలేదు. కుటుంబ పెద్దదిక్కు మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మండల ఎంపిపి డిఎస్ అనిత యాదవ్, మాజీ ఎంపిటిసి డిఎస్ శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.